జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 19,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

## నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

ఇసుక అక్రమ రవాణా చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పి కిరణ్ ఖరే


2

## ప్రతి హాస్టల్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు

- బాలికల హాస్టల్లో నిద్ర చేసిన కలెక్టర్ హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



## గ్రామపంచాయతీ భవనాలు పూర్తయ్యేనా?



**మంగపేట, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ):** మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పనులు నిలిచి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండలంలోని ఏడు గ్రామాల్లో అన్ని గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు లేక స్కూల్ బిల్డింగ్, అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి.ఇలా సాగడం వలన అరకొర వసతుల వలన అటు పిల్లలకు, ఇటు గ్రామపంచాయతి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.నూతన భవన నిర్మాణాలకు చర్యలు తీసుకున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేనితనంతో పాటు నిధుల లేమితో నిలిచిపోయాయి.ఎస్టి కాంపోనెంట్ పథకం ద్వారా ఒక్కో జీపీకి రూ.13 లక్షలు మంజూరు చేయగా,మండలంలో నర్సయిగూడెం గ్రామంలో భవనం... 2లో..

## ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి సాంబశివరావు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా గీసుకొండ, రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు సూపర్వైజర్ సిబ్బందితో మంగళవారం మీటింగ్ హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలని సూచించడం జరిగినది. అందులో ప్రధానంగా మాతా శిశు సంరక్షణ, వ్యాక్సినేషన్, సాధారణ ప్రసవాలు ,టిబి నోటిఫికేషన్ ,పల్లె దావకానలో సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల గురించి అప్డేట్ చేయడంలో కొన్ని ఆరోగ్య ఉప కేంద్రాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు వారిని ప్రశ్నించి పూర్తి చేయాలని హెచ్చరించడం జరిగినది. ప్రతి ఉద్యోగి తమ ఉద్యోగ ధర్మమును, సమయపాలనను పాటించాలని అన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో /డి ఐ ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తి చేయాలని నిర్దేశించడం జరిగినది .డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ టీబీ వ్యాక్సినేషన్, టీ బి

వివరాలు 2లో..

## భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి.** భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు

వివరాలు 2లో..

# నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

**- ఇసుక అక్రమ రవాణా చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించి, పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో విచారణ, స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై ఎస్పీ సమీక్ష జరిపి, కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేర స్థల పరిశీలన, సాక్ష్యాధారాల సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు సంబంధించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అధికారులంతా విజిబుల్ పోలీసింగ్ కి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ సందర్శనలు పట్టణంలో వార్డుల సందర్శనలు పెంచాలన్నారు. స్థానికంగా వుండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఆదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనాలు పూర్తయ్యేనా?

**మంగపేట, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి ):**

మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పనులు నిలిచి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండలంలోని ఏడు గ్రామాల్లో అన్ని గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు లేక స్కూల్ బిల్డింగ్, అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి.ఇలా సాగడం వలన అరకొర వసతుల వలన అటు పిల్లలకు, ఇటు గ్రామపంచాయతి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.నూతన భవన నిర్మాణాలకు చర్యలు తీసుకున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేనితనంతో పాటు నిధుల లేమితో నిలిచిపోయాయి.ఎస్టి కాంపోనెంట్ పథకం ద్వారా ఒక్కో జీపీకి రూ.13 లక్షలు మంజూరు చేయగా,మండలంలో నర్సాయిగూడెం గ్రామంలో భవనం పనులు ఇంకా ప్రారంభం కాలేదు. కొన్ని చోట్ల స్లాబ్ వేసి చేతులు దులుపుకున్నారు.మరి కొన్ని గ్రామాల్లో పక్షికంగా పూర్తి అయినవి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవన నిర్మాణాలు పూర్యయేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి సాంబశివరావు**

టీబీ వ్యాక్సినేషన్, టీ బి నోటిఫికేషన్ పూర్తి చేయాలని కోరడం జరిగినది. ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన వారందరినీ తగిన పరీక్షలు చేసి డాక్టర్ చే వ్యాధి నిర్ధారణ చేసి హైపర్ టెన్షన్, మధుమేహము, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణలు చేసి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ అర్చన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీని త్వరగా నమోదు చేస్తూ వారికి టీడీ వ్యాక్సినేషన్, రక్తహీనత లేకుండా ఐఎఫ్ఏ గోళీలు అందించాలని, మూడు చెకప్ లు పూర్తి చేసి డాక్టర్ చే పరీక్షలు చేయించాలని వారిని సాధారణ ప్రసవాల వైపు మళ్ళించాలని కోరడం జరిగినది. ప్రతి ఇండికేటర్ ను ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని తెలిపినారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ పల్లె దవాఖానలో అందించే అన్ని సేవలను ఆన్లైన్లో ఎంటర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ మోహన్ సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్, మాతృ శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ అర్చన, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ ,డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్ స్టాప్ ,డిపిఓ అర్చన ,డిడిఎం నితిన్ రెడ్డి మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి హాస్టల్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు

**- బాలికల హాస్టల్లో నిద్ర చేసిన కలెక్టర్ హనుమకొండ ప్రావిణ్య**



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి ):** మండలం వంగరలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాలలో హాస్టల్ నిద్ర చేసిన కలెక్టర్. ప్రతి హాస్టల్ లో నిబంధనలో మేరకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు.
మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని డాక్టర్ పివి రంగారావు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల కళాశాలను హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాలలోని విద్యార్థినుల తరగతి గదులు, డార్మెట్రీ, వంట గదులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలలో ఎంత మంది విద్యార్థినులు ఉన్నారని ప్రిన్సిపల్ ఆఫీన్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులను విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తున్నారా అని అడిగారు. పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పీఎం శ్రీ పథకం కింద విద్యార్థినులకు, పాఠశాలలో సమకూరిన సదుపాయాల వివరాలను, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని గ్రంథాలయాన్ని పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల కళాశాలలో 550 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గురుకుల పాఠశాల కళాశాలలోని వసతులను పరిశీలించినట్లు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల కళాశాలలో రూ. 24 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించినట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పది రోజులలో పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. హాస్టల్ లో మెష్ డోర్ల ఏర్పాటుకు ఆర్డర్ ఇవ్వగా త్వరలోనే వాటిని అమర్చనున్నట్లు చెప్పారు. కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ మరమ్మతు పనులు పూర్తికానున్నాయని అన్నారు. కొత్తగా అమలులోకి వచ్చిన డైట్ ప్రకారం హాస్టల్ విద్యార్థినులకు అందించే భోజన పట్టికను పాఠశాలలో డిస్ప్లే చేయడం జరిగిందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. రానున్న పదో తరగతి విద్యార్థినిలకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారా అని వివరాలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ఉదయం హాస్టల్లోని పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకోనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 109 గురుకుల పాఠశాలలు ఉన్నాయని, వాటి పర్యవేక్షణకు జిల్లాస్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. రెండు మూడు గురుకుల పాఠశాలలకు ఒక జిల్లా స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించినట్లు చెప్పారు. రెగ్యులర్ గా జిల్లా స్థాయి అధికారులు హాస్టల్స్ ను సందర్శించి భోజనం చేయడంతో పాటు అక్కడి పరిస్థితులను తమ దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల చివరి వారం జిల్లాస్థాయి కమిటీ సమావేశమవుతున్నట్లు చెప్పారు. అధికారులు హాస్టల్స్ ను సందర్శించి అక్కడి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తుండగా వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఎంపికైందని, ఈ పథకం కింద మంజూరైన నిధులతో అదనపు అభివృద్ధి పనులను చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. పీఎం శ్రీ పథకం కింద విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పీఎం శ్రీ పథకం జిల్లాలో ఎంపికైన 18 పాఠశాలలకు రూ. 2 కోట్ల 20 లక్షలు మంజూరయ్యాయని, ఇందులో రూ. 1 కోటి 50 లక్షలు పాఠశాలల్లో వివిధ వసతులు కల్పనకు నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. మిగతా అభివృద్ధి వసతుల కల్పనకు మిగతా నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఐదు వరకు హాస్టల్స్ ను సందర్శిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ గా జడ్పీ ఇతర పాఠశాలలో కాకుండా ఐదు వరకు హాస్టల్ను సందర్శించి అక్కడి వసతులను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడైతే ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమస్యలు ఉన్నాయో ఉన్న నిధులతో సమకూర్చుతున్నట్లు చెప్పారు. రెగ్యులర్ మెయింటెనెన్స్ తప్పనిసరిగా హాస్టల్స్ లో ఉండాలని నిర్దేశిస్తున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందించే విధంగా, అదేవిధంగా శానిటేషన్, టాయిలెట్స్ నిర్వహణ బాగుండేలా చూసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.అనంతరం హాస్టల్ ప్రిన్సిపల్, అధికారులతో సమావేశమై పాఠశాల కళాశాల గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ కు చెందిన విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అనంతరం హాస్టల్లో విద్యార్థినులు, డీఈఓ, మహిళా ఉపాధ్యాయిను లతో రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా డీఈవో వాసంతి, అడిషనల్ డిఆర్డివో శ్రీనివాసరావు, ఎంపీడీవో వీరేశం, ఎంఈవో సునీత రాణి, పంచాయతీరాజ్ ఏఈ వినయ్ రెడ్డి, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి.**



భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ చెరువు పూడికతీత పనులలో భాగంగా తీసిన మట్టిని ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తరలింపు జరగాలన్నారు. మట్టి తరలింపునకు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంతర్గత రోడ్డు( అప్రోచ్ రోడ్డు)ను నిర్మించాలని సూచించారు. మట్టి తరలింపు సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పనులు జరుగుతున్న చోట్ల రాత్రి వేళలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలించే వాహనాల నమోదు కోసం జంక్షన్, చెక్ పోస్ట్ ను ఏర్పాటుచేసి రెవెన్యూ, పోలీస్, సాగునీటి పారుదల, మున్సిపల్ శాఖల సిబ్బందితో 24 గంటల పాటు పర్యవేక్షణ, తనిఖీ ఉండేటట్టు చూసుకోవాలన్నారు. పూడికతీత మట్టి కావాలనుకునేవారు క్యూబిక్ మీటర్ కు రూ. 72 చెల్లించి తీసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, మున్సిపల్, కుడా, సాగునీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ

**- మతి పోయి తిరుగుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**



**టేకుమట్ల ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** చలివాగులోకి నీటిని విడుదల చేసేందుకు భూపాలపెల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక దృష్టి సారించి,మన పైన ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో,ఇరిగేషన్ మినిస్టర్ తో మాట్లాడి సాగునీరు తెప్పిస్తున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కొంతమంది బిఆర్ఎస్ నాయకులతో వాగు వద్దకు వెళ్లి మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.మంగళవారంమండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ,సోమవారం చలివాగులోని చెక్ డ్యాం వద్దకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వెళ్లి రైతులపై లేని ప్రేమను చూపించడం విడ్డూరంగాఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వంఅని, బిఆర్ఎస్ ప్రభుత్వం పెంచి పోషించిన దళారీ వ్యవస్థనురద్దు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఫలితంగా కోతలు లేకుండా పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతు నష్టపోకుండా చూసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు,ప్రభుత్వ ఖజానా నుంచి బిఆర్ఎస్ బడా నాయకులు గుట్టలకు,వ్యాపార కార్యాలయాలకు తీసుకున్న రైతుబంధు డబ్బులు నిజమైన రైతులకు చెందేలా ప్రణాళికలరూ పొందించి మూడు ఎకరాల లోపు రైతులకు రైతు భరోసాడబ్బులు వేయడంజరిగింద న్నారు.త్వరలోనే మిగతా రైతులకు వేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ప్రభుత్వ ఖజానా అంతా కొల్లగొట్టి,అప్పులకు అప్పుచేసి.బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కాంగ్రెస్ ప్రభుత్వం కడుతుందని గుర్తు చేశారు.అయినా ఇచ్చిన హామీలను నిజమైన లబ్ధిదారులకే అందేలాఎలాంటి అవకతవకలు లేకుండా అమలు చేసేందుకే కాస్త జాప్యం జరుగుతుంది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తుందని,అధికారం కోల్పోయే ఆందోళనలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలు మాట్లాడే ముందు,ప్రస్తుత పరిస్థితికి కారకులు ఎవరో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.లక్షల కోట్ల ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టి నాణ్యత లోపాలతో వానలకుకొట్టుకపోయేలా,కూలిపోయే విధంగా ప్రాజెక్టులు కట్టి గొప్పలు చెప్పుకుంటే ఏమిలాభం. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన దశాబ్దాల ప్రాజెక్టులు చెక్కుచెదరకుండా రైతులకుఉప యోగప డుతుంది.ప్రస్తుత మా ప్రాజెక్టుల నీళ్లే రైతులకుఉపయోగపడుతుందని లేనిపోని విమర్శలు చేస్తూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వాన్ని బదనాం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీకాంత్.మండల ఉపాధ్యక్షుడు మాథం కొమురయ్య,ప్రధాన కార్యదర్శి బండి రవీందర్,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,బ్లాక్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య,ఏఎంసి డైరెక్టర్ కనుమరుగుల సంపత్,మండలనాయకులు తోట గట్టయ్య. పొల్దసరి రాజేశం.సంగి రవి.బిక్కినేని సంపత్.వంగ నరేష్,కోరె చందు టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు పెరుమాడ్ల క్రాంతి.గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు.అల్లం ఓదెలు.గజ్జి రమేష్.పంజాల రవి.యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వైనల యశ్వంత్.యూత్ మండల అధ్యక్షుడు కోల్గూరి అనిల్.నాయకులు పండుగ అనిల్.పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రతిభా పురస్కారములు...



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవతరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్టును ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) నిర్వహించి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పి జ్యోతి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడులు అందించడం, గణితము, సైన్స్ సబ్జెక్టులలో టాలెంట్ టెస్టులు నిర్వహించి వారిలో దాగిన జ్ఞానాన్ని వెలికి తీయడం అభినందనీయమని తెలిపారు. ఈరోజు బాగా చదివిన విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడతాడని, విద్యార్థులు చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలని బాగా చదివి మంచి జిపిఎ తీసుకువచ్చి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులు డి ఐశ్వర్య, జి అర్పిత, జి రిషిత లకు శంకర్ నారాయణ డిక్షనరీలు మరియు మెమొంటోల్లు స్పెషలాఫీసర్ గారి చేతుల మీద అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీదేవి,శారద,రాధిక, జీవనజ్యోతి, శైలజ, స్వరూప పాల్గొన్నారు. 29

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



**మరిపెడ, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థిని మంచి మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసిన బిజెపి నాయకులు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, యాప సీతయ్య,ఒద్దిరాజు రామచంద్రరావు,చీకటి మహేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు నెహ్రూ నాయక్,పట్టణ అధ్యక్షురాలు మంగమ్మ లింగం నాయక్,గంగాధర్ చారి,గాదె రాంబాబు, హరికృష్ణ, బింగి రమేష్ సుధాకర్,జనార్ధన్,హుస్సేన్,జగన్,నాగరాజు, బిజెపి అభిమానులు పాల్గొన్నారు. 21

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి.



**రాయపర్తి ,ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** రాయపర్తి మండలం,గుబ్బడి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు మోహన్–వినోదా దంపతుల ప్రథమ పుత్రుడు గుగులోతు సంతోష్–అనూషా ల వివాహము వారి స్వగృహంలో జరుపగా మంగళవారం వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కంఠమమహేశ్వర ఆలయ అభ్భిద్ధికి లక్ష విరాళం



**వర్ధన్నపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ):** శ్రీ కంఠమమహేశ్వర ఆలయ అభ్భిద్ధికి ఖుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద రూ.లక్ష విరాళం అందజేశారు. మంగళవారం హైద్రాబాద్ లోని ఖుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ నివాసంలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రముఖులు కస్తూరి బాలరాజు ద్వారా ఎమ్మెల్యే వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి,రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వివేకానంద ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేసినట్లు సంఘ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ.... గౌడ సామాజిక వర్గానికి చెందిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తమ విజ్ఞప్తి మేరకు ఆలయాల అభివృద్ధి కోసం లక్ష రూపాయలు విరాళం అందజేసి ఉదారతను చాటుకున్నారని అందుకుగాను ఎమ్మె ల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ సట్ల కుమారస్వామి, గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట సూరి, ఉపాధ్యక్షులు సట్ల సూరి,సంఘం సభ్యులు కత్తి వేణు కుమార్,సమ్మెట యాకయ్య కాంగ్రెస్ జిల్లా నాయకులు,పోశాల వెంకన్న గౌడ్,పెదగోని కవిరాజు,సట్ల సమ్మయ్య,సట్ల సాయిలు,సట్ల నర్సింహులు,పెదగోని కోటి,సట్ల కుమారస్వామి,సట్ల శ్రీను,పోశాల లక్ష్మీనారాయణ, తాళ్లపెల్లి ఎల్లయ్య,గడ్డం సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆడిట్ తోనే వివో లోపాలను గుర్తించవచ్చు

**- వివో తప్పిదాలకు వివో ఏలు, ప్రతినిధులే బాధ్యులు**

**- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**

**- ప్రతి రూపాయికి సరియైన ఆధారాలు చూపాలి**

**- వర్ధన్నపేట ఏపిఎం వీర్ల వేణు సిబిఓ వెంకట్**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ):** గ్రామైక్య సంఘాలలో నెలసరి జరిగే లావాదేవీలలో పొరపాట్లు జరిగితే వివో సహాయకులు(వివో ఏలు), వివో ప్రతినిధులే బాధ్యత వహించాలని డిఆర్డిఎ ఏపీఎం వీర్ల వేణు సి బి ఓ ఆడిటర్ వెంకట్ సూచించారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో ఉప్పరపల్లి నల్లబెల్లి, కట్ర్యాల సంగేమ్ మండలంలోని వెంకటాపూర్ నల్లబెల్లి గ్రామాల గ్రామైక్య రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్ 2024 వరకు జరిగిన లావాదేవీలను డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామైక్య సంఘాలను రికార్డులను తనిఖీ నిర్వహిస్తున్నామని తెలిపారు. సభ్య సంఘాల వసూలు చెల్లింపులకు సరియైన ఆధారాలు చూపాలని అన్నారు. అలాకాకుండా విధుల పట్ల అలసత్వం వహిస్తే సంబంధిత వివోఏలు వివో ప్రతినిధుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. గుర్తించిన లోపాలను పై అధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు. ఈ తనిఖీల్లో వారి వెంట సీసీలు గోలి కొమురయ్య, స్వామి స్త్రీ నిధి మేనేజర్ కపిల్ వర్ధన్నపేట, సంగేమ్ మండలాల వివోఏ లు, ప్రతినిధులు కట్ట రజిత భవాని వివో ఏలు బిర్రు దయాకర్, మంజుల బిక్షపతి రాము రాజా రాణి ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి సి ఓ మురళి పాల్గొన్నారు.

## గబ్బెట అనిల్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం మైలారం గ్రామనికి చెందిన గబ్బేట అనిల్ అనారోగ్యంతో తొర్రూర్ మేడి కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా, వారిని హాస్పిటల్ లో పరామర్శించి,10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి , మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ తో మాట్లాడినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మా జీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, తిర్మల్ పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి అంగన్వాడి సెంటర్ వన్ పోషక ఆహార అవగాహన సదస్సు



- గర్భిణీ స్త్రీలు తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

- అంబాల విజయ ఆధ్వర్యంలో..

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మంగళవారం రోజున అంగన్వాడి సెంటర్ వన్ అంబాల విజయ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి పోషక విలువలు కలిగిన ఆహారం చాలా ముఖ్యమైనదని పండ్లు కూరగాయలు తృణధాన్యాలు ప్రోటీన్లు కాలుష్యం అధికంగా ఉండే ఆహార పదార్థాల తీసుకోవాలి ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను హ్యాండ్ వాష్ ను ఉపయోగించి శుభ్రం చేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు తగిన నిద్ర అవసరమని రోజు రాత్రి 8 గంటలకు పడుకోవాలి పిల్లల పెంపకం ఒక సవాలు తో కూడిన ది అదే సమయంలో ఎంతో సంతృప్తికరమైన పని,పిల్లలకు సామతుల్య ఆహారాన్ని అందించడం చాలా ముఖ్యం వారి ఆహారంలో పండ్లు కూరగాయలు ప్రోటీన్స్ పాల ఉత్పత్తులు ఉండేటట్టు చూడాలని పిల్లలకు భోజనం చేసే వేళలను క్రమబద్ధీకరించాలని పిల్లలు నీరు ఎక్కువ తాగేలా చూడాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివో లు పిల్లల తల్లిదండ్రులు గర్భిణీలు బోనగిరి రమాదేవి, పాములపర్తి రత్నకుమారి, గోరింటాల దేవేంద్ర, శనిగరం స్వరూప, బొజ్జ రాణి, కందుకూరి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా బొంకూరి శ్రీనివాస్ మాదిగ నియామకం



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న గ్రహీత బొక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన బొంకురి శ్రీనివాస్ మాదిగను నియమిస్తూ నియామక పత్రం అందజేసినారు తనంతరం ముఖ్యఅతిథిగా బొక్కల వెంకటస్వామి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్లైన్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసిన ఏ పెరికల్ డాటా ఆధారంగా జస్టిస్ షమీం అక్తర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం మూడు కేటగిరీలుగా ఏ బి సి గా విభజిస్తూ గ్రూప్ ఏ లో ఒకటో శాతం బి 9వ శాతం , సి లో ఐదవ శాతం మొత్తం 15% శాతంగా 2014 జనాభా ప్రకారం ఓవరాల్ గా ఎస్సీ వర్గీకరణ కు ఆమోదం తెలిపింది ఈ తెలిపిన అటువంటి ఆమోదాన్ని స్వాగతిస్తూ గౌరవ ముఖ్యమంత్రి కి మంత్రి రాజానరసింహ కి అభినందనలు కృతజ్ఞతలు మరియు వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ఆమోదాన్ని తెలపాలని మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ విజ్ఞప్తి చేస్తుంది. రాష్ట్ర కార్యదర్శి మామునూరు భాస్కర్ మాదిగ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎట్ల ఉపేందర్ మాదిగ హనుమకొండ జిల్లా ఉపా ధ్యక్షులు కందిక రాజు మాదిగ ఎలుకతుర్తి మండల అధ్యక్షులు బొంకూరి క్రాంతి మాదిగ అయినవోలు మండల అధ్యక్షులు బర్ల వెంకటస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు31



## ముగిసిన 10వ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



**మరిపెడ,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి):** ఈ నెల 14వ తేది నుండి 18 వ తేది వరకు మరిపెడ మండలంలో గెజిటెడ్ హెడ్ మాస్టర్ అనంతరావు,ఆంగ్ల ఉపాధ్యాయులు బయగాని. రామ్మోహన్, గణిత ఉపాధ్యాయులు ఎన్.పవన్ కుమార్ లతో ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీం,పదవ తరగతిలో పాఠశాల స్థాయిలో వేసే నిర్మాణాత్మక మూల్యాంకనం 20 మార్కుల అంతర్గత మార్కులను మరిపెడ మండలంలోని జడ్పిహెచ్ఎస్ గుండెపుడి, మహాత్మ జ్యోతిబాపూలే మరిపెడ,జడ్పీహెచ్ఎస్ తానంచెర్ల, భారతి విద్యా మందిర్ మరిపెడ, సెయింట్ అగస్టీన్ మరిపెడ, మాంటసోరి మరిపెడ,మోడల్ స్కూల్ మరిపెడ, సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ మరిపెడ లో పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయా పాఠశాలల్లో 10వ తరగతుల్లో నిర్మాణా త్మక మూల్యాంకనం లో 20 మార్కులను వేసే విషయంలో ఉపాధ్యాయ బృందానికి తగిన సలహాలు, సూచనలు అందజేయడం జరిగింది . ఈ ఇంట ర్నల్ మార్కుల పరిశీలన మరిపెడ మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# హాస్పటల్లో వైద్య సిబ్బందిని నియమించాలి



**వెంకటాపురం,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ సివిల్ హాస్పటల్ ను బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు భద్రాచల నియోజకవర్గ అదనపు ఇన్చార్జి తడికల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ..మండల కేంద్రం లోని సిహెచ్ సి సెంటర్ లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే వాటిని పరిష్కారం చేయాలని అన్నారు. ఆసుపత్రిలో పిల్లల డాక్టర్ లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ సెంటర్,గైనకాలజిస్ట్ డాక్టర్,అనస్థీషియా వైద్యులు లేరని తెలిపారు. వైద్యం సిబ్బంది కొరత కారణంగా నాణ్యమైన వైద్యం అందడం లేదని,అంతే కాకుండా హాస్పటల్లో ఉన్న బెడ్లని రిపేర్ చేయాలని బెడ్ షీట్లు పిల్లోలు కొత్తవి ఏర్పాటు చేయాలని అన్నారు. అదనపు స్వీపర్సు,ఎంఎన్ఓ , సెక్యూరిటీ గార్డు అదనపు ల్యాబ్ టెక్నీషియన్స్ కూడా ఇక్కడ అవసరం ఉందని పేర్కొన్నారు. తక్షణమే సీహెచ్ సి ఆసుపత్రికి కావలసినటువంటి సిబ్బందిని పరికరాలని ప్రభుత్వం నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కచ్చితంగా ప్రజలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్,నియోజకవర్గం ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు ,వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి,ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్,పార్టీ సీనియర్ నాయకులు సువ్వ వెంకటేష్,ఎన్నమల్ల నారాయణ మూర్తి,తాటి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల పరామర్శ



**టేకుమట్ల ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** మండలంలోని బోర్నపల్లి గ్రామంలో ని పెండల శ్రీనివాస్ తండ్రి పెండల రాములు ఇటీవల అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్,టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు,నెరెళ్ల రామకృష్ణ గౌడ్,రేణిగుంట్ల సమ్మయ్య,ఎర్ర సమ్మయ్య,మదనయ్య,రాయమల్లు,బక్కయ్య,రవీందర్,రాజమల్లు, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో సఖి అవగాహన సదస్సు..



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** .. సఖి అవగాహనా కార్యక్రమము ముల్కనూరు గ్రామంలో హనుమకొండ మార్గదర్శి మహిళా అభ్యుదయ సంస్థలో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి , సఖి కేస్ వర్కర్ భారతి పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను వివరించడం జరిగింది. చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది. గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచా రాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది. సమస్య ఉన్నప్పుడు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్181, చైల్డ్ లైన్ నెంబర్ 1098 కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983 088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది ఈ సదస్సులో చీఫ్ ఎగ్జిక్యూటివ్ కుమారస్వామి గారు, మార్గదర్శి మేనేజర్ పద్మ , కార్యదర్శి అనూష , డైరెక్టర్ స్వప్న , డైరెక్టర్ స్రవంతి , డైరెక్టర్ అంజలి ఎస్ హెచ్ జి మెంబర్స్ పాల్గొనడం జరిగింది.



## రాణి రుద్రమదేవి మాతృమూర్తి కి నివాళులు అర్పించిన ఎంపీ ఈటల రాజేందర్



**నర్సంపేట/ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, తల్లి జయశ్రీ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ వారి వెంట బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అజ్మీర సీతారాం నాయక్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, గుగులోత్ స్వరూప,గందె సుధాకర్,పరకాల కాంటెస్ట్ అభ్యర్థి కాళీ ప్రసాద్, బైరి కృష్ణ, సిద్ధం నగేష్, తదితరులు పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు. 28

## పిడిఎస్ బియ్యం పట్టుకున్న దామెర పోలీసులు



**దామెర, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠాత్మకూరు గ్రామంలో పోలీసులు పిడిఎస్ బియ్యం పట్టుకున్నారు. మంగళవారం పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో అశోక్ లే లాండ్ ట్రాలీ ఆటో పోలీసులను చూసి వెనకకు తిప్పుకొని వెళ్తున్న క్రమంలో ట్రాలీ ఆటో ను వెంబడించి పట్టుకున్నారు. ట్రాలీ ఆటో లో పిడిఎస్ బియ్యం ఉన్నాయి. దీంతో వెంటనే వాహనంలో ఉన్నవారిని విచారించగా వంగపహాడ్ గ్రామానికి చెందిన తెట్టె రాజు, అంబాల గ్రామానికి చెందిన బోయిని కృష్ణ వీరిద్దరూ ప్రజల వద్ద పిడిఎస్ బియ్యం ను కొని బయట అమ్ముతున్నామని పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి సుమారుగా 30 క్వింటాళ్ల బియ్యం ను స్వాధీనం చేసుకున్నట్లు దామెర ఎస్సై అశోక్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. 50

## గ్రామదేవతల ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

**-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**గణపురం ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ఆయన గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపి, గ్రామ దేవతల ఆశీర్వాదంతో ఈ ప్రాంతం దినదినాభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

## రావూరు గ్రామ రైతుల పంట పొలాలకు కెనాల్ నీరు అందించారు

**-స్థానిక రైతుల కోరిక మేరకు ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు సొంత నిధులతో సహకారం**



**పర్వతగిరి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండలంలోని ఆకేరు పరివాహక ప్రాంతంలో నీళ్లు లేక పొలాలు ఎండిపోయితున్నాయని అందోళన చెందిన పర్వతగిరి మండలంలోని రావూరు,దుబ్బ తండ, పెద్ద తండా అన్నారం రైతులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లడంతో ఎమ్మెల్యే సొంత నిధులు, ప్రత్యేక చొరవతో మండల పరిధిలోని పంట కాలువలకు కేనాల్ నీరు వచ్చాయి. స్థానిక రైతుల కోరిక మేరకు ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు సొంత నిధులతో పుడ్చుకుపోయిన మట్టి కెనాల్ కాలువలో చెత్త,చెట్లను పిచ్చి మొక్కలను తొలగించి నీరు పారేలా చేశారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి వెంకటేశ్వరపల్లి, రాయపర్తి మండలం కొత్తూరు గ్రామం మీదుగా మండలంలోని రావూరు వరకు నీరు అందడంతో పంట పొలాలు ఎండ కుండా కాపాడిన స్థానిక ఎమ్మెల్యే మా దేవుడు అంటూ.. రైతులకు బాంధవుడు మా ఎమ్మెల్యే అంటు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు దగ్గరుండి పని చేపించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు కు రైతులు అభినందనలు తెలిపారు. 39

## శ్రీ పట్టాభి రామాలయానికి నగదు వితరణ



**గణపురం ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి ఆలయంలో మాఘమాస బహుళ షష్టి మంగళవారం సందర్భంగా శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి వారికి గణపురం లోని శ్రీ సాన్విత కంటి హాస్పిటల్ యజమాన్యం ముత్యం స్వర్ణలత భాస్కర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజ అనంతరం ఆలయ అభివృద్ధికి 10116, రూపాయలను ఆలయ కమిటీ అందజేయడం జరిగింది కార్యక్రమ అనంతరం భాస్కర్ స్వర్ణలత దంపతులకు ఆలయ అర్చకులు నరేష్ భాస్కర్ దంపతులకు వేద ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గోవర్ధన్ కమిటీ సభ్యులు బూర రాజగోపాల్ మాదాసు అర్జున్ బండారు శంకర్ మాదాసు మొగిలి బటిక స్వామి దెయ్యాల భద్రయ్య మూల శ్రీనివాస్ గౌడ్ పాండవుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం దర్గా తల నీలాల మాయం విషయంపై విచారణ

- కళ్యాణ కట్ట టికెట్ ధర 100 రూపాయలు, గుండు కొరుగితే అదనంగా 100 - 200 రూపాయలు
- మహిళల పెద్ద తలనీలాలు మాయం
- చిన్న పిల్లల తలనీలాలు మాత్రమే చూపించిన వఫ్క్ బోర్డ్ ఇన్స్పెక్టర్
- 30 లక్షల సరుకు చాటుగా అమ్ముకొని 5 లక్షలు మాత్రమే వక్ఫ్ బోర్డులో జమ
- ఇక్కడి ఒక కళ్యాణ కట్ట చేసే వ్యక్తితో కుమ్మక్కు అయిన సుబ్బారావు
- వక్ఫ్ బోర్డు ఆదాయానికి గండి కొట్టిన వైనం
- జిల్లా మైనార్టీ అధికారి టి.రమేష్ విచారణలో తేలిన తల నీలాల మాయం.
- గ్రామ ప్రజలు సమక్షంలో విచారణ, తల నీలాల
- దొంగతనం చేసిన సుబ్బారావు పై ఇక్కడ సహకరించిన కళ్యాణకట్ట చేసే వ్యక్తి.
- ఇన్స్పెక్టర్ పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- విచారణ చేసి, తల నీలాలను రికవరీ చేయాలనీ వినతి పత్రం ఇచ్చిన గ్రామస్థులు



**పర్వతగిరి, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గా లోని తల వెంట్రుకలు మాయం పై విచారణ చేయడం జరిగిందని జిల్లా మైనార్టీ సెల్ అధికారి టి.రమేష్ తెలిపారు. ఇప్పుడు వున్న సరుకుచిన్న వెట్రుకలు కొద్దిగానే వుందని, దర్గా కల్యాణ కట్ట వద్ద పర్యవేక్షణ లేదని, ఇట్టి విషయాలను జిల్లా కలెక్టర్ సత్య శారదకి నివేదిక ఇస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికుడు ఎండి గౌస్ పాషా మాట్లాడుతూ ఒక వారం వచ్చే తలనీలాలను 70 వేల రూపాయలకు తీసుకున్నాను. ఆ తర్వాత నాకు ఇవ్వడం ఆపివేసి ఒక సంవత్సరం సరుకు కేవలం 5 లక్షలకు ఇవ్వడం పెద్ద మోసం. సంవత్సరానికి 30 లక్షల రూపాయల విలువ గల సరుకు 5 లక్షలకు ఎలా ఇస్తారు.? ఈ విషయంలో పెద్ద కుంభకోణం జరిగింది. సరుకు తీసుకున్న సుబ్బారావు పై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయాలి. సరుకు రాబట్టి బహిరంగ వేలం ద్వారా అమ్మాలని డిమాండ్ చేశాడు. గ్రామస్తులు మాట్లాడుతూ కల్యాణ కట్టకి టికెట్ ధర 100 రూపాయలు చెల్లించాలి గుండు కొరిగించిన అనంతరం భక్తుల దగ్గర జబర్దస్త్ చేస్తూ 100 నుండి 200 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. కొబ్బరికాయకు టికెట్ కొనాలి లోపలికెళ్లాక భక్తులను బలవంతంగా కానుకల రూపంలో బలి చేస్తున్నారు. కోడి కందూరైతే ఒక రకం యాటకుందూరైతే మరోరకం ఇలా చెప్పుకుంటూ పోతే అన్నారంలో అడుగుపెట్టిన నుండి అడుగడుగునా అక్రమ వాసుల దందా కొనసాగుతుందని ఇప్పటికైనా అధికారులు చొరవ చూపించి అన్నారంలో అక్రమ దందాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈరగని సాంబయ్య మాజీ సర్పంచ్, బిక్షనాయక్ మాజీ ఎంపీటీసీ, ఈరగని



మనోహర్, మాజీ ఎంపీటీసీ, జడల క్రిష్ట మాజీ సర్పంచ్,ఎస్ కే. షబ్బీర్ అలీ మాజీ మండల కో. ఆప్షన్ సభ్యులు, రాపోలు యాకయ్య మాజీ ఉప సర్పంచ్, ఎండీ గౌస్ పాషా, జిల్లా మైనారిటీ విచారణ అధికారి టి రమేష్ కి వినతిపత్రం ఇచ్చారు. అధికారులు, దర్గా సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలి

**-విద్యాశాఖ ఏఎంఓ మల్లారెడ్డి**




**వాజేడు, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):**

ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలని ములుగు జిల్లా విద్యాశాఖ ఏఎంఓ మల్లారెడ్డి అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఇంటర్ యాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ట్రైనింగ్ లో మల్లారెడ్డి పాల్గొని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట ఈ ఐదు మండలాలలోని ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న కాలమంతా ఇంటర్ నెట్ అనుసంధానంగా జరుగుతుందని, దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు శాస్త్ర సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో ఇచ్చే సూచనలు పాఠశాలలో పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. విద్యా ర్థులకు పాఠాలు చక్కగా అర్థమవుతా యని ఉపాధ్యాయులకు పనిభారం తగ్గుతుందని, ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐఎఫ్ పి విద్యార్థులకు ఉపయోగకరం, ఇంటర్ యాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ విద్యార్థులకు చాలా ఉపయోగకరమని అన్నారు. ఇంటర్ యాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ వినియోగం, నిర్వహణ అనే అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ ఫ్లాట్ ప్యానెల్ లో విద్యార్థులకు అభ్యసన సులభం అవుతుందని, ఉపాధ్యాయులకు బోధన సులభం అవుతుందని, సమయం వృధా కాకుండా తక్కువ సమయంలో ఎక్కువ అంశాలను ఫ్లాట్ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు అందించవచ్చని, ఫ్లాట్ ప్యానెల్ ద్వారా ఉపాధ్యాయులకు సమయం మిగులుతుందని, ఈ అదనపు సమయాన్ని విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఎంఈఓ అన్నారు. ఎటువంటి సందేహాలు లేకుండా ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్స్ ద్వారా పూర్తి సమాచారాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు, హిందీ రిసోర్స్ పర్సన్ లు పొరిక స్వరూప్ సింగ్, జాకీర్, అలీ, లకావత్, బాలాజీ, బి.అశోక్, బి.రమేష్, యన్.సుజాత, ఐదు మండలాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## సరోత్తం రెడ్డిగారి కే మొదటి ప్రాధాన్యత ఓటు

**గణపురం ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):**

గణపురం రూరల్ తెలంగాణలో ఫిబ్రవరి 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ - నల్గొండ - ఖమ్మం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శ్రీ సరోత్తం రెడ్డి గారికే మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈరోజు గణపురం మండల కేంద్రంలోని పాఠశాలలోని ఉపాధ్యాయులను కోరడం జరిగింది అలాగే 9240015247 గల నెంబర్ కు మిస్డ్ కాల్ కూడా ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు దీజీవీ కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజెపి మండల సీనియర్ నాయకులు మాదాసు మొగిలి ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ వడ్డే రాజశేఖర్, బీజేవైఎం నాయకులు డాకూరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో సిఫారసు చేసిన ఎరువులు వాడాలి




**వాజేడు, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని అరుణా చలపురం, టేకులగూడెం గ్రామాలలోని రైతుల భూమి నుండి సేకరించిన మట్టి నమూనాలకు వ్యవసాయ శాఖ ద్వారా పరీక్షలు నిర్వహించి ఫలితాలు రావడంతో ఆయా గ్రామాలలోని రైతులకు భూసారా పరీక్ష పత్రాల ప్రాముఖ్యతపై మం డల వ్యవ సాయ అధికారి ముంజ మహేష్ మంగళవారం అవగాహన కల్పిం చారు. మండల వ్యవసాయ అధికారి మహేష్ మాట్లాడుతూ భూసార పరీక్ష పత్రాల ఆధారంగానే సిఫా రసు చేసిన పంటలను వేసుకొని, సిఫారసు మేరకు వ్యవసాయంలో ఎరువులను వాడా లని, ఎక్కువ మొత్తంలో ఎరువులు వాడితే భూమి పొరల్లో వున్న ఉప యోగపడే సూక్ష్మ జీవులు చనిపోయి భూసరం తగ్గే అవకాశం ఉందని, అంతేకాకుండా, జనుము, జీలు గు, పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట ఎరువులు పంటకు ముందు వేసుకొని భూమిలో కలి యదున్నితే సేంద్రియ కార్బణం పెరగడంతో పాటు భూమి సారవంతం అవుతుందని తె టలిపారు. పంట కోతలు అయిపోయిన తర్వాత వేసవి కాలంలో వ్యవసాయ శాఖ తరుపున భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాలు మళ్ళీ సేకరిస్తామని తెలిపారు. వ్యవ సాయ విస్తరణ అధికారులు హరీష్,జాఫర్,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే రోడ్డుపైన మంటలు చెలరేగిన బొలెరో వాహనం దగ్ధం



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మంగళవారం తెల్లవారుజామున 2:30 నిమిషాల సమయమున నేషనల్ హైవే రోడ్డుకు అనుకోనున్న పెట్రోల్ బంక్ ఎదురుగా హెచ్ బి కోటిలింగం. తండ్రి వీరాంజనేయులు వయసు( 53) సంవత్సరాలు కులం కురుమ మా యొక్క ఓం సాయి ఎగ్ సెంటర్ ప్లాట్ నెంబర్ (19) సీతారాంపురం హయత్ నగర్ ఆర్ ఆర్ డిస్టిక్ హైదరాబాద్ నివాసం. వాహనం నంబర్ టీఎస్ 07482 గూడ్స్ వాహనం బొలెరో ఈ యొక్క ఓనర్ ని ఈ యొక్క వెహికల్ ని డ్రైవర్ పేరు ఖలీమ్ అన్సారి లైసెన్స్ 612011 0003419 హైదరాబాదు నుంచి ఎగ్స్ తీసుకురావడానికి ఎల్కతుర్తి కి వచ్చినాడు మా యొక్క డ్రైవర్ ఎల్కతుర్తి సెంటర్లో 18/2/2025 ఉదయము తెల్లవారుజామున 2:30 నిమిషాలకు టీ తాగి మళ్లీ హనుమకొండ పోయే దారిలో వాహనం స్టార్ట్ చేసి కొంత దూరం పెట్రోల్ పంపు వరకు వెళ్లగానే వాహనము నుండి స్పార్క్ వచ్చి ఆకస్మాత్తుగా మంటలు ఎగిసిపడినాయి వారి యొక్క డ్రైవరు అక్కడికి చేరిన ప్రజలు మంటలను ఆర్పడానికి ప్రయత్నం చేసినారు తరువాత ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేయగా ఫైర్ వెహికల్ మంటలను అదుపు చేసినారు. ప్లాస్టిక్ ఎగ్స్ ట్రేస్ సుమారు రూపాయలు 95 వేల రూపాయలు ఉన్నాయి ఫైర్ వెహికల్ వచ్చినా అదుపు చేసిన కూడా మా యొక్క వాహనం నందు ఉన్న ఫ్లఫు ట్రేస్ హ్యాండ్ ప్లాస్టిక్ ట్రేస్ కూడా పూర్తిగా కాలిపోయినాయి ఈ యొక్క ప్రమాదం వలన మాకు మొత్తం రూపాయలు 8, లక్షల 50 వేల రూపాయలు నష్టం వాటిల్లినది ఈ సంఘటన జరిగినప్పుడు డ్రైవర్ గ్రామ ప్రజలు అలాగే వాహనాదారులు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నం చేశారు. దయచేసి ఈ ప్రమాదం గురించి విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోగలరని అభ్యర్థిస్తున్నాము. గ్రామ ప్రజలు వనపర్తి వంశీ, వనపర్తి వరుణ్, వాహనాదారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఈజీఎస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు

**- పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో ఎల్ భాస్కర్**



**గణపురం ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26న శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి ఆలయం ముస్తాబవుతుంది. ఇందులో భాగంగా ఈజీఎస్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పారిశుద్ధ్య పనులు పిచ్చి చెట్ల తొలగింపు కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఈజీఎస్ కూలీలు చేస్తున్న పనులను పర్యవేక్షించారు. శివరాత్రి పర్వదినానికి తక్కువ సమయం ఉండడం వల్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నారు. శివరాత్రి మహోత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- విద్యుత్ వినియోగదారులు సహకరించాలి**

**- వెంకటాపురం ఏడిఈ ఆకిటి స్వామి రెడ్డి**

**వాజేడు, వెంకటాపురం (నూగూరు), ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో, మరమ్మతుల కారణంగా 19వ తేదీ నేడు బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి అదేరోజు సాయంత్రం ఐదున్నర గంటల వరకు వాజేడు, వెంకటాపురం మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయపడుతుందని వెంకటాపురం విద్యుత్ శాఖ ఏడిఈ ఆకిటి స్వామి రెడ్డి ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. సరఫరా నిలిపివేసిన సమయంలో అవకాశాన్ని బట్టి సింగిల్ ఫేస్ సరఫరా చేసేందుకు ఆ సమయంలో ప్రయత్నం చేస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు రెండున్నర గంటల విద్యుత్ అంతరాయానికి, సహకరించాలని కోరారు. వినియోదారులకు నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయంగా అందించేందుకు, విద్యుత్ శాఖ వినియోగదారుల సహకారంతో కృషి చేస్తున్నట్లు ములుగు జిల్లా విద్యుత్ ఆపరేషన్ డిఈ. పి. నాగేశ్వరరావు, నూగూరు వెంకటాపురం ఏ.డి.ఈ. ఆకిటి స్వామీ రెడ్డి ఆ ప్రకటనలో విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలి

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలి**

**- ఆదిలాబాద్ ఎంపీ గోడే నగేష్**

**- ములుగు జిల్లాలో విస్తృత ప్రచారం చేపట్టిన ఎమ్మెల్సీ అభ్యర్థి**



ములుగు జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి ఆధ్వర్యంలో వరంగల్ ,నల్గొండ,ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబందించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా భారతీయ జనతా పార్టీ అదిలాబాద్ ఎంపీ గోడే నగేష్,బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్త%శీ% రెడ్డి పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అదిలాబాద్ ఎంపీ గోడే నగేష్ మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ వరంగల్, నల్గొండ, ఖమ్మం అభ్యర్థిగా పులి సరోత్తం రెడ్డికి బిజెపి అభ్యర్థిగా అవకాశం కల్పించింది.సరోత్తం రెడ్డి ఉపాధ్యాయుల సమస్యలపై చాలాకాలంగా పోరాటం చేశారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తి పులి సరోత్తం రెడ్డి అని అన్నారు.ప్రస్తుతం తెలంగాణలో అధికార పార్టీగా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ ఉంది.కానీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధ్యాయులకు ఏం చేయలేదని,అదేవిధంగా ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నో హామీలు ఇచ్చి కూడా ఏమి చేయలేని పరిస్థితిలో ఉంది.కాబట్టి ఏ అభ్యర్థి గెలిచినా కూడా ప్రభుత్వాలకు వంత పాడేవారే కానీ బిజెపి అభ్యర్థి ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారం అమలయ్యేలా కృషి చేస్తారని తెలిపారు. మేధావులు, లెక్చరర్స్, ప్రైవేట్ ఉద్యోగులు. ఉపాధ్యాయులు ఆలోచించి మీ ఓటును ఫిబ్రవరి 27న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను చట్టసభల్లో మీ గొంతుకై పెద్దన్న పాత్ర పోషించి గళం లేవనెత్తగలుగుతారు. ప్రస్తుతం ఉన్న సమస్యలపై మాట్లాడగలుగుతారు. కాబట్టి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి సరోత్తం రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు.అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే ప్రతి సమస్య పట్ల పనిచేసే వ్యక్తికి పట్టం కట్టాలని, ఉపాధ్యాయులు, మేధావులు,ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు మీ వెంటే ఉండి ప్రతి సమస్యపై పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,చింతల పూడి భాస్కర్ రెడ్డి,ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా అధికార ప్రతినిధి సూర్యదేవర విశ్వనాద్, కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్,సీనియర్ నాయకులు తక్కల్లపల్లి దేవేందర్ రావు,కార్యాలయ కార్యదర్శి రవిరెడ్డి,మండల అధ్యక్షుడు రాయంచు నాగ రాజు,జిల్లా కౌన్సిల్ మెంబర్ రాకేష్ యాదవ్,నాయకులు బైకని మహేందర్,అప్పని సురేష్ ,పాపిరెడ్డి,రాకేష్ రెడ్డి, వైనాల సంపత్,రాకేష్, సిద్దు ,రఘువీర్ ,బిక్షగౌడ్, రాంబాబు ,కిషోర్,తపస్ నాయకులు గంట శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు టిపియుఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):.** రేషన్ బియ్యం తరలిస్తున్న నమ్మదగిన సమాచారం మేరకు బియ్యాన్ని ముల్కనూర్ ఎస్సై సాయి బాబు తన సిబ్బందితో పట్టుకున్నారు. మంగళవారం మండలంలోనిసమ్మక్క ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీల్లో భాగంగా అక్రమంగా సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న ములకనూరు పోలీసులు .ములకనూరు గ్రామానికి చెందిన కస్తూరి శివప్రసాద్ దగ్గర నుంచి 10 క్వింటాల రేషన్ బియ్యం , బొలెరో వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేశారు.ఎవరైనా రేషన్ బియ్యం అక్రమంగా తరలించిన కొన్నా అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడును అని ఎస్ఐ తెలిపారు. 47

# డ్రంక్ అండ్ డ్రైవ్



**పర్వతగిరి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్సై భోగం ప్రవీణ్ ఆధ్వర్యంలో సిబ్బంది రాజు, బాబురావు లతో కలిసి పొలుకమ్మ చెరువు కట్టపై వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టేస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్ దరించకపోవడం, వాహనాల కు నంబర్ ప్లేట్ లేకపోవడం, సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పర్యాటక శాఖ మంత్రిని కలిసిన టూరిజం శాఖ ఉద్యోగులు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి....** రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రిని కలిసిన టూరిజం శాఖ ఉద్యోగులు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని కలిసి ఉద్యోగుల క్రమబద్ధీకరణ , జీతాల పెంపు తదితర సమస్యల పై మంత్రి తొ చర్చించడం జరిగింది. మంత్రి సాను కూలంగా స్పందించి జీతభత్యాల పెంపు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చాడా వెంకట్ రెడ్డి ,తెలంగాణ పర్యాటక శాఖ కాంట్రాక్ట్, అవుట్ సోర్స్ ఉద్యోగుల సంఘం జనరల్-సెక్రటరీ సబ్బు రాజమౌళి, సంస్థ ఉద్యోగులు యల్. సాంబశివ రెడ్డి, యు. రమేష్ బాబు ,యస్. డి నాసర్ అలీ,తదితరులు పాల్గొన్నారు. 48

# బొడ్రాయి ప్రతిష్టపన లో పాల్గున్న శాసన మండలి ప్రతీపక్షనేత



గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18 గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ లో పాపయ్య పల్లె పరిధిలో బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న శాసన మండలి ప్రతిపక్షనేత శ్రీ సిరికొండ మధుసూదనాచారి చెల్పూర్ గ్రామంలో రామాలయం ఓపెనింగ్ లో ముఖ్య అతిథి గా పాల్గొని ఆ దేవుని దర్శించుకుని ప్రజల అందరిని చల్లగా చూడమని వేడుకున్న శాసన మండలి ప్రతిపక్షనేత శ్రీ సిరికొండ మధుసూదనాచారి వారివెంట మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఊరుగొండలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు



**దామెర, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**
దామెర మండలం ఊరుగొండ గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయములో మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు, శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవములు నిర్వహించనున్నట్లు అర్చకులు, దేవాలయ అభివృద్ధి కమిటి తెలిపారు. ఈ మేరకు కార్యక్రమ వివరాలు వెల్లడించారు. తేది. 24-02-2025 సోమవారం రోజున ఉదయం 6:00 గం?లకు గణపతి పూజ, రుద్రాభిషేకము 8:00 గం?లకు శ్రీ లక్ష్మీగణపతి, నవగ్రహ, రుద్ర సహిత మహా మృత్యుంజయ హోమము. ఉదయం 11:05 ని?లకు శ్రీ శివ కళ్యాణ మహోత్సవము, మ? 1:00 గం౹ఎలకు మహా అన్నదాన కార్యక్రమము, సాయంత్రం ఎ౹6.00 గంటలకు గ్రామంలో స్వామివారి ఊరేగింపు జరుపనున్నారు. తేది. 25-02-2025 మంగళవారం రోజున స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, తేది. 26-02-2025 బుధవారం రోజున మహా శివరాత్రి రోజున ప్రాతఃకాల రుద్ర అభిషేకములు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతీ పరమేశ్వరులు ఆశీస్సులు పొందాలని అర్చకులు, దేవాలయ అభివృద్ధి కమిటి మరియు గ్రామస్థులు కోరారు.

## దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి..



**దామెర, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**
తన కొడుకు పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఓ తల్లి వేడుకుంది. బాధితురాలు దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన ఒడుదోలు కవిత తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి అందాద 8 గంటల సమయంలో ఖిలా వరంగల్ కు చెందిన నూనె రాకేష్, చింటు (దిలీప్) వీరిద్దరూ ఇంటికి వచ్చి తన కుమారుడైన ఒడుదోలు పవన్ ను మాట్లాడే విషయం ఉందంటూ.. బైక్ పై ఎక్కించుకొని తీసుకెళ్లినట్టు బాధితురాలు తెలిపింది. ఎంత సమయం గడిచినా తన కుమారుడు ఇంటికి తిరిగి రాకపోవటంతో అనుమానం వచ్చి పవన్ కు ఫోన్ చేసింది. అప్పుడు అతని ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. తెలిసిన వారిని అందరిని అడిగి చూసింది. ఎవ్వరి నుండి సమాచారం రాలేదు. పవన్ ను తీవ్రంగా గాయ పరిచి రాత్రి అందాద రాత్రి 12 గంటల ప్రాంతంలో తన కుమారున్ని ఊరుగొండ గ్రామంలోని జంక్షన్ లో వదిలి వెళ్లారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గాయాలైన పవన్ ను వెంటనే హనుమకొండ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నట్టు ఆమె పేర్కొంది. తన కుమారుని పై దాడికి పాల్పడి గాయ పరిచిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. పవన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్టు.. తన కుమారునికి సదరు వ్యక్తుల నుండి ప్రాణ హాని ఉందని పేర్కొంది.

# ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ గోపాలరావు

- ఆశ్రమ పాఠశాల విద్యార్థి వినీత్ మృతి పట్ల విచారణ





**వాజేడు, ఫిబ్రవరి 18, ప్రజాజ్యోతి:**
ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు, వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నందు వైద్య సిబ్బంది అందరికీ సమావేశం నిర్వహించి, అన్ని జాతీయ కార్యక్రమాల మీద సమీక్షించారు. అలాగే పేరూరు గ్రామంలోని గిరిజన ఆశ్రమ ఉన్నతపాఠశాల విద్యార్థి సోయం వినీత్ మరణ విచారణలో భాగంగా పాఠశాలను సందర్శించి పాఠశాల నందు విద్యార్థుల యొక్క సిక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి విద్యార్థులకు ఏమేమి జబ్బులు వస్తున్నాయి, వాటికి ఎలాంటి మందులు ఇస్తున్నారని, రిఫరల్ సేవలు ఏ విధంగా అందుతున్నా యన్న దాని గురించి అడిగి రికార్డును పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం హాస్టల్ లోని వంటశాలను పరిశీలించి, పిల్లలు నిద్రిస్తున్న వసతి గృహం గదులను కూడా పరిశీలించి, దోమల భారీ నుండి రక్షించుకొనుటకు దోమతెరలు వాడవాలని, కిటికీలకు జాలీలు వాడాలని తెలిపారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న వేళ మానసికంగా దృఢంగా ఉండాలని, పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలనే విషయాలను తెలియజశారు. మృతి చెందిన విద్యార్థి సోయం వినీత్ ఇంటిని సందర్శించి ఆ మృతికి గల కారణాలను తల్లి, మేనమామ లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, ఎంసీవీబీడీసీ, టీబీ డాక్టర్ యోషిత, వాజేడు వైద్యాధికారి మధుకర్, వాజేడు, పేరూరు పీహెచ్సిల వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, పేరూరు హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, పిహెచ్ఎన్ సంగీత, స్టాఫ్ నర్స్ అనూష, పీజీహెచ్ఎం నారాయణ, హాస్టల్ వార్డెన్ శ్రీను, ఎమ్ఎల్హెచ్పి నవీన్, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ కు ఘన స్వాగతం పలికిన సంగెం మండల బీజేపీ నాయకులు

**సంగెం, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):**
ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం పర్యటన ముగించుకొని వరంగల్ జిల్లా పరిధిలోని పరకాల నియోజకవర్గం మచ్చాపూర్ గ్రామంలో మంగళవారం రోజున బీజేపీ సంగెం మండల అధ్యక్షులు దామెర్రుప్పుల చంద్రమౌళి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళిప్రసాద్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి,మాజీ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు రహమతుల్లా,కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి,గొర్ల కాపారుల సెల్ మాజీ అధ్యక్షులు జక్క చేరాలు,జిల్లా మండల నాయకులు తదితరులు ఘన స్వాగతం పలికారు.



## టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**టేకుమట్ల ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా టీచర్ ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగావరంగల్, ఖమ్మం,నల్గొండ, ఉపాధ్యాయఎమ్మెల్సీ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం టేకుమట మండలంలోని కేజీబీవీ టేకుమట్లపాంశాల యందు మండల బిఆర్ఎస్ నాయకులతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్,చిట్యాల మాజీజెడ్పిటిసి గొర్రె సాగర్,మాజీవైస్ఎంపీపీ పోతనవేన ఐలయ్య, మాజీఎంపీటీసీ ఆది రఘు,మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్,బిల్లకంటి ఉమేందర్రావు, రాజేందర్,మహేష్, పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

- మరిపెడ ఎస్సై బోలగాని సతీష్



**ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి భవిష్యత్తులో అత్యున్నతమైన స్థాయికి చేరుకోవాలని మరిపెడ ఎస్సైలు బోలగాని. సతీష్,సంతోష్ లు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని కేరళ గ్లోబల్ స్కూల్లో వార్షిక ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఆట,పాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువులో ముందుకెళ్లాలన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి పదో తరగతి పరీక్షలే కీలకం అన్నారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి కన్నా తల్లిదండ్రులకు, చదువులు నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలన్నారు. భవిష్యత్తులో చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, మంచి మార్గాలను ఎంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ స్కూల్ డైరెక్టర్లు జరుపుల. కాలునాయక్,అఫ్జల్,ప్రిన్సిపాల్ బెన్నీ థామస్,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## టీచర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం : బిజెపి అభ్యర్థి సరోత్తం రెడ్డి

**నర్సంపేటఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**
నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించగలరని ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని, జీవో 317 వలన



ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యల గురించి పోరాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి ముఖ్యులని అన్నారు. ఓటర్ల వారి అభిప్రాయ సలహాలు తీసుకొని మొదటి ఓటు బిజెపికి వేయాలని ప్రతి ఒక్క ఓటర్లకు విన్నవించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ అభ్యర్థి కాళీ ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,గుగులోత్ స్వరూప, బైరి మురళీకృష్ణ మల్లాడి తిరుపతిరెడ్డి, రాంబాబు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషమ్మ జన్మదినం సందర్భంగా కొత్తూరు దేవాలయంలో ప్రత్యేక పూజలు.



**రాయపర్తి, ఫిబ్రవరి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** కొత్తూరు శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం లో ఎర్రబెల్లి ఉషమ్మా జన్మదిన వేడుకలు.రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో మంగళవారంఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మ దినం సందర్బంగాస్థానిక శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినఎస్ .ఆర్ .ఆర్. ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన స్థానిక మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీని వాస్, తాటికాయల భాస్కర్, చిప్ప శ్రీను, కందికట్ల శ్రీనివాస్, బీమ ని యాదగిరి, శ్రీనివాస్, కొండా భాస్కర్, రమేష్పాల్గొన్నారు.4

# ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలి

- కష్టపడ్డ ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా..
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కొరకు కలిసికట్టుగా పని చేయాలి..
- రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్..



**రేగొండ/కొత్తపల్లిగోరి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, నా గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రోజున రేగొండ, కొత్తపల్లిగోరి మండల కేంద్రాలల్లో ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలని, కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బికొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే... రెండు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాల కంటే ముందు ఎమ్మెల్యే రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవాలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన నాణ్యతతో చేపట్టాలని సూచించారు.

## ఉచిత వైద్య శిబిరం



**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్నారం సబ్ సెంటర్ నాగేపల్లి గ్రామములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశాల తో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామం లో 38 మందికి వైద్య పరీక్షలు చేసి 14 మందికి రక్త నమూనాలు సేకరించి 14 మలేరియా రాపిడ్ టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు.అంటు వ్యాధుల పై అవగాహణ కల్పిస్తూ దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తల తిస్కోవాలని డాక్టర్ సుస్మిత తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ రమ్య,సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్, మండల పంచాయతీ ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య,పంచాయతీ కార్యదర్శి సురేష్, తదితరుల పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో ఇబ్బంది పడుతున్న రైతులు

**వర్ధన్నపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ):** అకాల విద్యుత్ కోతలతో ఇబ్బంది పడుతున్నారని మహేందర్ రెడ్డి పత్రికా ప్రకటన లో పేర్కొన్నారు. 24 గంటలు అంతరాయం లేకుండా విద్యుత్ అందిసు _న్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అకాల విద్యుత్ కోతలు విధిస్తూరైతులను ఇబ్బం దులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమరి ్శంచారు. రైతుల పంటలు చేతికొచ్చే సమ యంలో విద్యుత్ కోతలు మరియు లోవేల్టేజ్ సమస్య వల్లరైతుల మోటార్లు కాలిపో యి రైతులు అనేక సమస్య లు ఎదుర్కొంటు న్నారని, ఆర్థికంగా నష్టపోతున్నా రని ఆయన ఆరోపిం చారు. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటి పోయి ఇబ్బందులను ఎదుర్కొం టు న్న రైతులకు విద్యుత్ కోతలతో మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా తయారైందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కోతలు లేకుండా, లో వోల్టేజ్ సమస్య లేకుండా చూసి రైతులను నష్టపోకుండా చూడాల ని లేదంటే రైతుల తరఫున పోరాటం చేస్తామని రైతులకు న్యాయం జరిగే వరకూ రైతులతో కలిసి పోరాటం చేస్తామని వారు అన్నారు. వర్ధన్నపేట నియోజకవ ర్గానికి అందవలసిన దేవాదుల ప్రాజెక్టు నీళ్లు ఇప్పటికీ అందడం లేదని వాటిని అందించే దిశగా ఎమ్మెల్యే నాగరాజు పని చేయడం లేదు అని అన్నారు. కనీసం దేవా దుల నీళ్లు అన్ని గ్రామాలకు కెనాల్ ద్వారా అంది ఉంటే చెరువుల్లో నీళ్లు ఉండి భూగర్భ జలాలు పెరిగేవని ఆ విధంగా రైతుకు లాభం జరిగేదని కానీ స్థానిక ఎమ్మెల్యే దానిపై దృష్టి సారి ంచకు ండా రాజకీయా లకు మాత్రమే పరిమితం అయ్యారని మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే నాగరాజును విమర్శి ంచారు. ఇప్పటికైనా పంట చివరి దశలో దేవాదుల నీళ్లు వచ్చే విధంగా కృషి చేసిన రైతులకు ఎంతో కొంత మేలు చేసిన వారు అవుతారని మహేందర్ద్ అన్నారు...

# కాటారం తహసిల్దార్ ఆఫీస్ స్లాబ్ నుండీ పెచ్చులు

- దిద్దుబాటు చర్యలు శూన్యం




**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం వరండలో స్లాబ్ పై నుండి పెచ్చులు ఎప్పుడు ఊడిపడతాయా అన్నట్టు ప్రమాదం పొంచి ఉంది ఆఫీసులో నిరంతరం ప్రజలు తమ తమ పనుల నిమిత్తం వస్తూ పోతుంటారు. ఇలాంటి తరుణంలో ఆఫీస్ వరండ్డలో స్లాబ్ పై పెచ్చులు ఊడిపడేలా ఉన్నాయి. ప్రమాదాలు జరగక ముందే అధికారులు దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# పాపయ్యపల్లి పాఠశాలను తనిఖీ చేసిన తహశీల్దార్ గిరిబాబు

- పాఠశాల నిర్వహణపై అసంతృప్తి
- ప్రధానోపాధ్యాయుడిపై ఉన్నతాధికారులకు పిర్యాదు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం వెంకటాపూర్ తహశీల్దార్ బి.గిరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల నిర్వహణపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పాఠశాలకు గైర్హాజర్ అయ్యారని తెలిపారు.మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా స్టాక్ రిజిస్టర్ నెల రోజుల నుండి అప్ డేట్ చేయలేదని పేర్కొన్నారు.రోజు వారి మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, వారానికి 3రోజులు గుడ్లు పెట్టాల్సి ఉంటే 1 గుడ్డు మాత్రమే పెడుతున్నారని అన్నారు.రిజిస్టర్ లోని విద్యార్థుల హాజరు పట్టిక సరిగా నమోదు చేయడం లేదని,పాఠశాల యందు మూత్రశాలలు సైతం పరిశుభ్రంగా ఉంచడంలేదని తెలిపారు.ఇట్టి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని తహశీల్దార్ గిరిబాబు తెలిపారు.

# కోతుల దాడిలో గాయపడ్డ రాజు

- కోతుల నివారణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్




**మంగపేట, ఫిబ్రవరి18(ప్రజా జ్యోతి ):** మంగపేట మండలం కమలాపురంలో మంగళవారం ఇస్లావత్ రాజు అనే వ్యక్తి పై కోతులు దాడి చేసాయి. దీనితో అవ్యక్తి కాలుకి తీవ్రంగా గాయపడ్డాడు.గ్రామంలోని కొంత మంది యువకులు మాట్లాడుతూ గతంలో కమలాపురంలో కొంతమంది గ్రామ పెద్దలు ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి నామమాత్రంగా కోతులు పట్టి ప్రజాధనాన్ని దుర్యోగం చేసారని మండి పడ్డారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కోతుల బెడద నుండి కాపాడలని కోరారు. లేనిచో గ్రామ ప్రజల సమక్షంలో తీవ్ర నీరసను చేపడతామని గ్రామస్తులు మండిపడ్డారు.ఈ కార్యక్రమం లో గాజర్ల సంతోష్ కుమార్ ఇస్లావత్ శివకుమార్, అంతటి రాజు, మేనుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టర్ ఆవిష్కరణ



**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ నియోజకవర్గ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టర్ను మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఆవిష్కరించారు. మంథని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభారీ రావుల రాజేందర్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ కి గత టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరద్యోగ భృతి ఇయ్యకుండా మభ్యపెట్టి మోసం చేశాయని ఈ రాష్ట్రం లో ప్రతిపక్ష పాత్ర పోషించాలంటే బీజేపీ గ్రాడ్యువేట్ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి మరియు,టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలి కి పంపించలని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఆకుల శ్రీధర్, పచ్చిస ప్రభారీలు, వంశీ, శ్రవణ్, సాగర్ల రవి, నాగుల సాయి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన తహశీల్దార్ గిరిబాబు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను మంగళవారం వెంకటాపూర్ తహశీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ బి.గిరిబాబు సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గిరిబాబు పోలీస్ స్టేషన్ లో పలు విషయాల గురించి ఆరాతీయటంతో పాటు ఫ్రెండ్లీ పోలీస్ గురించి ఆరా తీయడం జరిగింది. అదేవిధంగా పెండింగ్ ఫైల్స్, సిసి కెమెరాల పనితీరు గురించి తెలుసుకున్నారు. అంతేకాకుండా నైట్ పెట్రోలింగ్ రిజిస్టర్ ను సైతం తనిఖీ చేయడం జరిగింది. ముఖ్యంగా రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఫిబ్రవరి 27న ఉన్నందున మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ లో భాగంగా రౌడీషీటర్స్,బైండోవర్స్, హైపర్ సెన్సిటివ్,సెన్సిటివ్ గ్రామాలను గుర్తించుట, లైసెన్స్ వెపన్స్ హ్యాండోవర్ గురించి ఎస్సై జక్కులసతీష్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.అనంతరం పోలీస్ స్టేషన్ లోని పలురికార్డులను తహశీల్దార్ తనిఖీ చేశారు.

## మంద పద్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి.



**రాయపర్తి ,ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి.**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మంద పద్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించినఎస్ .ఆర్ . ఆర్ ఫౌండ్డేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన స్థానిక మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య, పార్టీ ముఖ్య నాయకులు గొట్టం ప్రతాప్ రెడ్డి, పొన్నం కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ మంద శ్రీనివాస్, పార్టీ నాయకులు కొనకటి అంజయ్య, ఇంతల కుమార్, పొన్నం సతీష్, కాసోజ్ యాకమాచారి, ఎనగందుల సామ్రాట్ పాల్గొన్నారు.

## రావుల తండాలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఝాన్సీ రెడ్డి.

**- రాయపర్తి మండలంలోని రావుల తండాలో దుర్గమ్మ తల్లి పండుగ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి .**



**రాయపర్తి, ఫిబ్రవరి 18 ,ప్రజా జ్యోతి.**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని రావుల తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర సందర్భంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు..భక్తులతో కలిసి వారు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా లి ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూదుర్గమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని కోరుకుంటుటన్నాను. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయి. దేవతామూర్తుల పూజల ద్వారా మన మనోశాంతి పెరుగుతుంది, కుటుంబాలలో ఐక్యత, ఆనందం ఏర్పడుతుంది. గ్రామ అభివృద్ధికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. భక్తి, భవితవ్యాన్ని కలిసి నడిపించగలిగితేనే గ్రామాలు సుసంపన్నంగా మారతాయి అని పేర్కొన్నారు..ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు..ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..

## కొండూరు గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిబోనమెత్తిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి.



**రాయపర్తి ,ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి.**
రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో ఎల్లమ్మ తల్లి పండుగ వేడుకలో మంగళవారం పాల్గొని గంప నెత్తిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ ఝాన్సీ రాజేందర్ రెడ్డి .వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలోని గుట్టమీద భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ పండుగలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా, భక్తులతో కలిసి ఝాన్సీ రెడ్డి గంప నెత్తినెత్తుకొని అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు చేశారు. భక్తి మయమైన ఈ వేడుకల్లో వారు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూఎల్లమ్మ తల్లి అనుగ్రహం నియోజకవర్గ ప్రజలందరికీ కలగాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మనోభావాలను మరింత బలపరిచేలా ఉంటాయి అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పటిష్టంగా కొనసాగించాల్సిన బాధ్యత మనందరిదీ. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.అంతేకాకుండా, గ్రామ ప్రజలు, భక్తులు, యాత్రికులు పెద్ద సంఖ్యలో ఈ పండుగలో పాల్గొన్నారు. స్థానిక మహిళలు, భక్తులు గంపలతో అమ్మవారికి తమ భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తి నైవేద్యం అర్పించారు. ఆలయ పరిసరాల్లో వివిధ భక్తి కార్యక్రమాలు, సంగీత భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి.ఈ వేడుకలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవ.



## మృతునీ కుటుంబాన్ని పరామర్శించిన బి. ఆర్ .ఎస్ నాయకులు.

**- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం నూనె క్యాన్ పంపిణీ**



**రాయపర్తి ఫిబ్రవరి 18 ,, ప్రజా జ్యోతి.**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో మంగళారం బి.అర్.ఏస్.పార్టీ నాయకులు వంగాల యాకంత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణీ చేసిమునిగాల రవి కి అనారోగ్యంతో చికిత్స తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,స్థానిక నాయకులు అయిన సొసైటీ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు తోట నర్సింగం, వంగళ యాదగిరి, సత్యం, మాచర్ల సోనారి, తోట నందు, తోట కృష్ణ మూర్తి, సత్తూరి వెంకన్న, యాకయ్య, విజయ్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు



**–బియ్యం నూనె క్యాన్ అందించిన ఎస్. ఆర్ .ఆర్ చైర్మన్.**
**రాయపర్తి, ఫిబ్రవరి 18 ,ప్రజా జ్యోతి.**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆకారపు సోమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఏస్. అర్.అర్.ఫౌండేషన్ ధ్వర్య ంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందిం చినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీని వాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన స్థానిక మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీనివాస్, తాటికాయల భాస్కర్, చిప్ప శ్రీను, కందికట్ల శ్రీనివాస్, బీమని యాదగిరి, శ్రీనివాస్, కొండా భాస్కర్, రమేష్, పాల్గొన్నారు.3